ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -273 పేజీలు - 08 వెల - 06/- శనివారం 4 జనవరి 2025

## నాలెడ్జ్ ఎకానమిలో
# ఉన్నత స్థితికి ఎదగాలి

**ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి**

**హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు**

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు**



హైదరాబాద్, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
నాలెడ్జ్ ఎకానమిలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు



## సజ్జల కుటుంబంపై
## భూ కబ్జా ఆరోపణలు...

- విచారణకు పవన్ ఆదేశం
- కడప శివార్లలో 52 ఎకరాల భూములు కబ్జా చేశారంటూ ఆరోపణలు
- పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశం
- పేదల, ప్రభుత్వ భూముల జోలికి వస్తే సహించేది లేదన్న పవన్

అమరావతి, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబంపై భూ కబ్జా ఆరోపణలు వచ్చాయి. కడప శివార్లలో 52 ఎకరాల చుక్కల భూములు, అటవీ భూములు, ప్రభుత్వ భూములను సజ్జల కుటుంబీకులు ఆక్రమించుకున్నారంటూ వచ్చిన ఆరోపణలు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి. ఈ కబ్జా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం సీరియస్ అయింది. భూ కబ్జా వ్యవహారంపై విచారణ జరపాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. సజ్జల కుటుంబం కబ్జాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని అటవీ, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. పేదల, ప్రభుత్వ భూముల జోలికి ఎవరు వచ్చినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికారులు విచారణ నిమిత్తం రంగంలోకి దిగారు. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు భూములను సర్వే చేస్తున్నారు. మరోవైపు, ఈ భూముల్లోనే సజ్జల గెస్ట్ హౌస్ కట్టుకున్నట్టు తెలుస్తోంది.



## అల్లు అర్జున్ కు భారీ ఊరట...

రెగ్యులర్ బెయిల్ మంజూరు

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో బన్నీకి భారీ ఊరట

రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశం

## గత పదేళ్లలో పేదల కోసం
# 4 కోట్ల ఇళ్లు కట్టాం

**నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ**

**మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని**

**పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని**

**బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్**



న్యూఢిల్లీ జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు.

## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో
## ఏపీ మంత్రులు



- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సీఎం
- అధ్యయనం నిమిత్తం కర్ణాటకలో ఏపీ మంత్రులు
- కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

## బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ
## సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్

**ఈ నెల 11 నుంచి 15 వరకు జగన్ యూకే పర్యటన**

**కుటుంబ సమేతంగా వెళుతున్నామన్న వైసీపీ అధినేత**

**అనుమతి ఇవ్వాలంటూ సీబీఐ కోర్టులో పిటిషన్**

**కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించిన న్యాయస్థానం**




## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు
# మధ్యాహ్న భోజనం...

**ప్రారంభించనున్న నారా లోకేశ్**

**ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు**

**డొక్కా సీతమ్మ పథకం పేరిట ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**

**విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేశ్**

అమరావతి, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం'



## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

**రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు**



న్యూఢిల్లీ జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది

# గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టాం

(మొదటి పేజి తరువాయి)
ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్:** అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

# కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ఏపీ మంత్రులు

జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ఎన్నికల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కర్ణాటకలో పర్యాటిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీ హెూంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేడు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డిని, కర్ణాటక అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కర్ణాటకలో పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు.

# త్యాగధనుల పోరాట స్ఫూర్తిని మరువకూడదు

**నైతిక విలువలతో యువత ముందుకు సాగాలి**

**రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**

**ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో క్యాలెండర్ ఆవిష్కరణ**



అమరావతి జనవరి 2 (రిపబ్లిక్ న్యూస్) :
దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఎందరో మహనీయులు, త్యాగధనుల పోరాట స్ఫూర్తిని ప్రతి భారతీయుడు మరువరాదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహ్మద్ సహకారంతో ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో రూపొందించిన 2025 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను మంత్రి ఫరూక్ వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో శుక్రవారం ఆవిష్కరించారు. బ్రిటిష్ తెల్ల దొరల పాలనలో ఉన్న భారత్ ను, తెల్ల దొరల పాలన నుండి విముక్తి చేసేందుకు కుల మతాలకు అతీతంగా, జాతి మత తారతమ్య బేధాలను పక్కనపెట్టి ఎందరో మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమాన్ని వివిధ రూపాల్లో చేయడం జరిగిందన్నారు. ఇందులో ముస్లిం స్వాతంత్ర సమరయోధులు చేసిన ప్రాణత్యాగాన్ని మంత్రి గుర్తు చేశారు. స్వాతంత్ర సమరంలో దేశం కోసం పోరాడి అమరులైన వారి ప్రాణ త్యాగాలను మరువరాదని అన్నారు.భావితరాలకు కూడా వారి పోరాట స్ఫూర్తిని తెలియజెప్పేందుకు స్వాతంత్ర ఉద్యమ మహనీయుల చిత్రాలను సందర్భం వచ్చినప్పుడల్లా ప్రజలకు తెలియజేసే చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. దేశం కోసం పోరాడి అమరులైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని యువత నైతిక విలువలతో, క్రమశిక్షణతో, దేశం పట్ల అంకితభావంతో భారతదేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి ఫరూక్ అన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో క్యాలెండర్ ను రూపొందించడం పట్ల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ ని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీం అధ్యక్షులు సలీం పాషా, ఏం హెచ్ పి ఎస్ నాయకులు జాఫర్, షకీల్,అఫ్జల్, గౌరవ సలహాదారు ముఫ్తీ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రాలతో ముద్రించిన క్యాలెండర్–2025 ప్రతులను 25 వేలకు పైగా దేశ వ్యాప్తంగా అందించనున్నారు.

# నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

(మొదటి పేజి తరువాయి)
. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో–వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్–10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు' అని చంద్రబాబు అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, దిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

# అల్లు అర్జున్ కు భారీ ఊరట...

## రెగ్యులర్ బెయిల్ మంజూరు

హైదరాబాద్, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు భారీ ఊరటను కల్పించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. రిమాండ్ ముగిసిన నేపథ్యంలో ఇటీవల జరిగిన కోర్టు విచారణకు అల్లు అర్జున్ వర్చువల్ గా హాజరయ్యారు. అదే రోజున రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. రెగ్యులర్ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఈరోజు తీర్పును వెలువరించింది. బన్నీకి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా, బెయిల్ మంజూరు సందర్భంగా కోర్టు అల్లు అర్జున్ కు పలు షరతులు విధించింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అల్లు అర్జున్ తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వెల్లడించారు.

# నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం...

(మొదటి పేజి తరువాయి)
అమలు చేయాలని నిర్ణయించారు. (జనవరి 4) విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 398 పాఠశాలలు అనుసంధానమై ఉండగా, అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.

# విమానాశ్రయాల విస్తరణపై దృష్టి

## అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) : రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయాల్సి ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్ట్‌ల విస్తరణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరిగింది.. కుప్పం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి పరిస్థితిపై చంద్రబాబు నాయుడు.. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.. ఇక, అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్నారు సీఎం చంద్రబాబు.. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌పై దృష్టి పెట్టాలని సూచించారు.. అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నంకు దగ్గరలో ఈ ఎయిర్‌పోర్ట్ ఉండే విధంగా ఏర్పాటు జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులపై గురువారం రోజు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించిన విషయం విదితమే.. ఏపీ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసిన సీఎం.. ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు సాయం చేయాలని విషయాన్ని వెల్లడించారు.. విశాఖ, విజయవాడ లో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు సీఎం. విశాఖలో మొదటి దశలో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్ల మార్గంలో.. గాజువాక నుంచి విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ వరకు 4 కిలోమీటర్ల పాటు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.. విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# జూన్ 15 లోపు తల్లికి వందనం పథకం అమలు : మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
ఏపీలో సూపర్ సిక్స్ పథకాలపై కూడా వైసీపీ రాద్ధాంతం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో వేర్ హౌస్ కార్పొరేషన్ గోడౌన్ లను అచ్చెన్నాయుడు నేడు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన హామీల్లో ప్రతి ఒక్కటీ నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. జూన్ 15 లోగా తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ.22 వేల కోట్ల వడ్డీ కడుతోందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం వెంటిలేటర్ పై ఉందని, కేంద్రం సహకారం అందించడం వల్ల రాష్ట్రానికి ఆక్సిజన్ అందించగలిగామని, తద్వారా రాష్ట్రం కుదుటపడుతోందిన వివరించారు.
కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా ఖజానాలో ఉన్న సంపద సరిపోవడం లేదని అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. అయినప్పటికీ, వెనుకంజ వేయబోమని, అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

## రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి పేజి తరువాయి)
దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్

అమరావతి, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్) :
మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సీబీఐ కోర్టును అనుమతి కోరారు. జనవరి 11 నుంచి 15 వరకు యూకే పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ జగన్ నేడు సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం... కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. సీబీఐ కౌంటర్ తర్వాత వాదనలు వింటామని స్పష్టం చేసింది. కాగా, తాను కుటుంబ సమేతంగా లండన్ వెళ్లాలనుకుంటున్నట్టు జగన్ పిటిషన్ లో పేర్కొన్నారు. జగన్ కుమార్తెలు యూకేలో విద్యాభ్యాసం చేస్తుండడం తెలిసిందే. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ పై బయటున్నారు. అందువల్ల, ఆయన విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి. గత కొన్నేళ్లుగా ఆయన కోర్టు అనుమతితోనే విదేశాలకు వెళుతున్నారు.

ప్రజా రిపబ్లిక్



# విద్యార్థులు సృజనాత్మకత కలిగి ఉండాలి

## సాధించాలనే తపన ప్రతి విద్యార్థిలో ఉండాలి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల ప్రతినిధి, జనవరి 03, రిపబ్లిక్ న్యూస్ ::**
విద్యార్థులు చదువును విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా తెలుసుకుని విద్యనభ్యసిస్తే ఉన్నత స్థితిలో రాణించగలుగుతారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్పిజి పాఠశాలలోని జిల్లాస్థాయి సదరన్ సైన్స్ ఫెర్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఈఓ జనార్ధన్ రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రేమంత కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేసే రీతిలో కాకుండా విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా తెలుసుకొని విద్యనభ్యసిస్తే ఉన్నత స్థితికి చేరుకోవడమే కాకుండా నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారన్నారు. పాఠశాలలో నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, సైన్స్ ఫెయిర్ లాంటి పోటీ అంశాలలో విద్యార్థులందరూ భాగస్వాములై సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న వార్షిక పాఠ్యాంశాలతో పాటు అదనపు కరికులాన్ని పెంపొందించుకుంటే పోటీ పరీక్షల్లో నెగుకొచ్చే సామర్థ్యం కలిగి ఉంటారన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా ఎల్లప్పుడూ మెదడుకు పని పెడుతూ మేధస్సును సంపత్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతికూల ఆలోచనలను పక్కనపెట్టి అనుకూల దృక్పథాన్ని అలవర్చుకొని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరితో క్రమశిక్షణతో మెలగాలన్నారు. చదువుతోపాటు ఆటపాటలు, ఏదో ఒక లైఫ్ స్కిల్ కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. తాను చిన్నప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్లే కలెక్టర్ స్థాయికి ఎదగలిగానని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సైన్స్ ఫెర్ లలో పాల్గొంటే భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు మంచి పునాదిగా ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రతి పోటీ అంశంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# 10,వతేదీ వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా



మహానంది, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్):
మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండరామ స్వామి వారికిఈనెల 10,వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు వేద పండితుల రవిశంకర్ అవధాని తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్సవం జరుగుతుందన్నారు.తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక అభిషేకార్చనలు అనంతరం ఉత్సవమూర్తులకు విశేషాలంకరణతో క్షేత్రంలోని ఉత్తరద్వారం వద్ద కొలువుతీర్చి అక్కడ ఉత్తరద్వార పూజ,ప్రత్యేక అర్చనలు తిరుప్పావై సేవలు నిర్వహిస్తారన్నారు.అనంతరం కోదండరామాలాయంలో షుమారు 500 కేజీల వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో లోకకళ్యాణార్థం లక్ష పుష్పార్చన వైభవంగా నిర్వహించబడుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమాలకు నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి,రామపుల్లమ్మ గార్ల సహకారంతో జరుపబడుతుందన్నారు



## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



మహానంది, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్):
నంద్యాల నుంచి దిగువ మెట్ట వెళ్లే రైలు మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. డోన్ నుంచి గుంటూరు వరకు వెళ్లే రైలులో ఓ వ్యక్తి ప్రయాణం చేశారని చెప్పారు. చలమ నుంచి దిగువమెట్ట వరకు ఉన్న రైలు మార్గంలో ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో 32 రకాల ఫిర్యాదులు వస్తున్నాయి

### : మంత్రి అనగాని

జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్రంలో కలెక్టర్లు, జేసీలతో ప్రాంతీయ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఏపీ రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రధానంగా 32 రకాల ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఒక లక్షకు పైగా అర్జీలు ఆర్వోఆర్ అంశాలపైనే ఉన్నాయని వివరించారు. రీ-సర్వే వివాదాలపై 7 వేల అర్జీలు వచ్చాయని, రెవెన్యూ సదస్సుల్లోనే అర్జీల పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామని మంత్రి అనగాని చెప్పారు. రెవెన్యూ సదస్సులు జనవరి 8న ముగుస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలో సంక్రాంతి తర్వాత కూడా మరో ఐదు రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు.

## ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల ప్రతినిధి, జనవరి 03, రిపబ్లిక్ న్యూస్ ::
జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపిడి,ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్ధన్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పరులు కల్పించడంలో ఏపీడి, ఏపీవోలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన పనుల్లో లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 2.3 లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలం 3000 మందికి మాత్రమే వందరోజుల పని దినాలు కల్పించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72 లక్షల హౌసింగ్ మ్యాన్డేస్ ఉన్నప్పటికీ పనులు కల్పించలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధ్వాన రీతిలో ప్రగతి చూపిన అధికారుల ఫైళ్ళ ను సర్క్యులేట్ చేయాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్నచోట కూడా పనులు కల్పించడంలో అశ్రద్ధ చేస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్, సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానంలో ప్రగతి ఉండడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ నిర్దేశించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# గడచిన 24 గంటల్లో విజిబుల్ పోలీసింగ్ లో క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు - జిల్లాలో కట్టుదిట్టంగా రాత్రి పహారాలు - జిల్లాలో విస్తృతంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమాలు**







**నంద్యాల క్రైం జనవరి 2,( రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం, మద్యం, ఇసుక, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. నైట్ బీట్ లలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై, రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ, జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు, పట్టణాలలో విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓటిపి, బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పొట్టల్లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 540 మందిని గుర్తించి 1,66,635/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది. అదేవిదంగా



260 మంది నుండి 50,735/- రూపాయలను జరిమానను రికవరీ చెయ్యడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపే 16 మందిని గుర్తించి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 13 వాహానాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 62 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 86 కేసులు నమోదు చేసి 7020/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది. ఈ దాడులలో కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 07 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 4200/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారనే సమాచారం మేరకు సంబందిత పోలీసు అదికారులు దాడులు చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు తదుపరి చర్య నిమిత్తం 7000/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో నాటు సారాయి ,అక్రమమధ్యం నియంత్రించడంలో భాగంగా ఒక కేసులు నమోదు చేసి 05 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## టైక్వాండో పోటీలో పథకాలు సర్టిఫికెట్లు సాధించిన విజేతలను అభినందించిన ఎడిఫై వరల్డ్ స్కూల్ డాక్టర్ జోసెఫ్ డేవిడ్ ప్రిన్సిపాల్





కర్నూలు ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్: స్థానిక శుక్రవారం ఉదయం విద్యార్థిని విద్యార్థులకు పథకాలు సర్టిఫికెట్లు గెలుపొందిన విద్యార్థులకు పథకాలు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. మాట్లాడుతూ మా ఎడిఫై వరల్డ్ స్కూల్లో టైక్వాండో సాధన చేస్తూ జిల్లాస్థాయి పోటీలో పాల్గొని పథకాలు సాధించడం చాలా సంతోషమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 16 క్రీడాకారులు పోటీల్లో పాల్గొని బంగారు సిల్వర్ బ్రాస్ మెడల్స్ సాధించడం జరిగింది ఈ కార్యక్రమంలో M ప్రత్యూష PSP ప్రైమరీ G అఖిలాండేశ్వరి PSP ప్రైమరీ మరియు గోపాల్ వలి ప్రతిభ టైక్వాండోమాస్టర్ వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్ట్ ఉద్యోగముల నియామకపు ప్రకటన




కర్నూల్ ప్రతినిధి జనవరి 03. ప్రజా రిపబ్లిక్ : కర్నూలు ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము , కడప జోన్ IVవారి పరిధిలోని 15 ఫార్మసిస్ట్ ఉద్యోగములను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగములకు సంబందించిన దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరములు http://cfw.ap.gov.in వెబ్ సైట్ నందు ఉంచడమైనది. అభ్యర్థులు దరఖాస్తును వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తుతో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుముతో పోస్టుకు సంభందించిన సర్టిఫికెట్లను జతపరచి 04.01.2025 నుండి 17.01.2025 వ తేది సాయంత్రం 5 గం.లోపల దరఖాస్తుల ను ప్రాంతీయ సంచాలకులు వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము , కడప నందు అందజేయవలసినదిగా కోరడమైనది. నిర్దేశించిన గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోనబడవు అని తెలియచేయడమైనది. కావున అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోనవలసినదిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదిఖారి కర్నూలు తెలియచేయడమైనది.

## దరఖాస్తుదారులు రాకపోవడంతో వెను తిరిగిన అధికారులు

మహానంది ,జనవరి 3,(రిపబ్లిక్ న్యూస్ ) దరఖాస్తుదారులు రాకపోవడంతో భూ సర్వే కు సంబంధించి రెవెన్యూ మరియు మహానంది ఆలయ అధికారులు వెనుతిరిగారు. మహానంది దేవస్థానానికి సంబంధించిన భూమిలో తమకు రహదారి ఉందని దారి చూపించాలని కోరుతూ సర్వేకు చేసినట్టు సమాచారం. ఒకరిని పావుగా వాడుకొని ఆ మేధావి దరఖాస్తు చేయించినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఈ రహదారి ఆలయ భూమిలో ఏర్పాటు అయితే తమ పొలంలో ఒక త్రీ స్టార్ హోటల్ ఏర్పడుతోపాటు ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ కు అనుమతులు తీసుకొని వస్తానని గత కొంతకాలం నుంచి ఒక మహా మేధావి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. గత 10 సంవత్సరాల నుంచి ఈ ప్రయత్నం సాగుతున్న దేవాదాయ శాఖ మరియు రెవెన్యూ స్థానిక రైతుల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు సమాచారం. నేడు కూడా రైతుల నుండి వ్యతిరేకత వ్యక్తమైనట్లు తెలుస్తుంది.

## సావిత్రిబాయి పూలే జయంతిని బాలికల అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించాలి






**కర్నూల్ ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్:** సావిత్రిబాయి పూలే జయంతిని బాలికల అక్షరాస్యత దినోత్సవం గా ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా డిమాండ్ చేశారు. ఈరోజు కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి అంజి అధ్యక్షతన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హాజరైన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడారు. నేడు దేశంలో చదువుల్లో అమ్మాయిలు ముందంజలో ఉన్నప్పటికీ పురుషులతో పాటు సమానంగా చదువుకునే అవకాశం ఉండటంలో వెనకబడి ఉన్నారని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందయని విమర్శించారు. సావిత్రిబాయి పూలే జయంతిని బాలికల అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించి దేశం మొత్తం పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే గారీ జీవితమంతా బాల్యవివాహాలు సతీసహగమనానికి బాలికల చదువుల కోసం కృషి చేశారని అన్నారు. నేటికీ దేశంలో బాల్యవివాహాలు విపరీతంగా జరుగుతున్నాయని వాటికి సంపూర్ణంగా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలు అదృశ్యాలపై సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్రున్నిస బేగం మాట్లాడుతూ నాడు సావిత్రిబాయి పూలే త్యాగమే నేడు మనం అనుభవిస్తున్నామని కొనియాడారు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి సామాజిక బాధ్యతను అలవరుచు కోవాలి







కర్నూల్ ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్: విద్యార్థిదశనుండే సమాజిక బాధ్యతను అలవరచుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ పిలుపునిచ్చారు. రాయలసీమ యూనివర్సిటీ NSSవిభాగం వారు ఈరోజు బహిరంగ ప్రదేశంలో భారీ పరిశుభ్రతాకార్యక్రమానికి (One day massive cleaning programme in public places) ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్, సైన్స్ మరియు ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన విద్యార్థులు స్థానిక కర్నూలు రైల్వే స్టేషన్లో పరిశుభ్రతాకార్యమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. పచ్చదనంతోపాటు, పరిశుభ్రతను కాపాడుకున్నపుడే భవిష్యత్తరాలు భద్రంగా మనుగడ సాగించగలవన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు ఎంతో పెద్ద పీట వేస్తున్నాయన్నారు. తమవంతుగా వర్సిటీతోపాటుగా అనుబంధ కళాశాలల ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని ఆచార్య నాయక్ వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరాన్ని ప్రతి పౌరుడూ తెలుసుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమంలో భాగంగా వర్సిటీలో తరచుగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ NSS సమన్వయకర్త డాక్టర్ పి. నాగరాజు తెలిపారు. అయితే క్యాంపస్లో కాకుండా ఏదైనా బహిరంగ ప్రదేశంలో కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో ఈరోజు స్థానిక రైల్వేస్టేషన్లో ఈ భారీ పరిశుభ్రతా కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలిస్తూ సహకరించిన కర్నూలు రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం. శేషఫణి, హెల్త్ ఇనిస్పెక్టర్ విజయ్ కుమార్, రైల్వే ఇన్స్ పెక్టర్ రామ్మోహన్, SI టి. ప్రేమ్ కుమార్, ASI ఎస్. రమేష్ రెడ్డితోపాటు రైల్వే పోలీసులకు వర్సిటీ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ NSS ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. వెంకటరత్నం, డాక్టర్ బి. విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డితోపాటు వివిధ విభాగాల విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సంచార రైతు బజార్లను ప్రారంభిస్తున్నాం

## : కర్నూలు జెసిడాక్టర్ బి నవ్య





కర్నూల్ ప్రతినిధి జనవరి3ప్రజా రిపబ్లిక్:
రాష్ట్ర ప్రభుత్వం సంచార రైతు బజారు ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. నేడు ఆ శు క్రవారం కర్నూల్ లో ఆమె సంచార రైతు బజార్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ...ప్రజల సౌలభ్యం కోసం వారి వీధులలోనే సంచార రైతు బజార్లను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బీ. నవ్య అన్నారు. ప్రజల సౌలభ్యం కోసం తమ ఇంటి వద్దకే కూరగాయలు కొనుగోలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





కర్నూల్ ప్రతినిధి జనవరి 3:: ప్రజా రిపబ్లిక్:
ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ను అవాజ్ నగర అధ్యక్షులు, ఇస్మాయిల్ ఆవాజ్ నగర అధ్యక్ష కార్యదర్శులు, పి ఇక్బాల్ హుస్సేన్ ఎస్ ఎం డి షరీఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. మాట్లాడుతూ ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించే ఆనవాయితీ ఉందని అన్నారు. ఆవాజ్ కమిటీ నగర ప్రజల యొక్క సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఉందని మరి ముఖ్యంగా మైనార్టీల సమస్యలు తీసుకొని ఆవాజ్ తన గొంతు విప్పితోందని ప్రభుత్వం నుండి రావలసిన బడ్జెట్లో వాటా గాని ప్రజల సంక్షేమ పథకాలు పట్టడం కోసం ప్రభుత్వాలపైన ఒత్తిడి పెంచడం కోసం ఆవాజ్ కమిటీ పని చేస్తా ఉందని వివరించారు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆవాజ్ నగర ఉపాధ్యక్షులు సయ్యద్ అహ్మద్ ,చాంద్ బాషా, ఫయాజుల్ కరీం, ఎస్ డి ఖాజా పాషా, మహబూబ్ బాషా ,ఇంతియాజ్, ట్రెజరర్ ఇలియాజ్ ,నగర సహాయ కార్యదర్శులు, నాసిర్ అహ్మద్, బషీర్ అహ్మద్, మొహమ్మద్ నబీ ,అడ్వకేట్ మొల్ల మహమ్మద్ రఫీక్, అబ్దుల్లా ఖాన్ వాహీద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు వన్-స్టాప్ హెల్ప్‌లైన్

## - హెల్ప్ లైన్ నంబర్ లాంచ్ చేసిన మంత్రి టీ.జీ భరత్



కర్నూల్ ప్రతినిధి జనవరి 03 ప్రజా రిపబ్లిక్:
రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ తెలిపారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఆహార పరిశ్రమల ప్రోత్సాహక సౌలభ్య వన్-స్టాప్ హెల్ప్‌లైన్ %-% 04045901100 ను మంత్రి టీజీ భరత్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలలో పారదర్శకతను పెంచడం, ఆహార ప్రాసెసింగ్ రంగంలోని పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, వారి సమస్యలకు పరిష్కార మార్గాలను చూపడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అన్నారు.
ఈ హెల్ప్‌లైన్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 (FPP4.0) కు సంబంధించిన కీలకమైన సమాచారం, స్పష్టతలను అందించడం ద్వారా పెట్టుబడిదారులు, పరిశ్రమలు సులభంగా తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగించేందుకు సహాయపడుతుందన్నారు. అంతేకాకుండా, ప్రాజెక్ట్ రిపోర్ట్ సమర్పణ నుండి అన్ని అవసరమైన దశల్లో ప్రభుత్వ అనుమతులు పొందే వరకు నూతన పరిశ్రమలకు సహాయ సహకారం అందించడంలో ఈ హెల్ప్‌లైన్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.
దీని ద్వారా కొత్త పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు లభించేలా చూడబడుతుందన్నారు.
మైక్రో-ఎంటర్‌ప్రెన్యూర్స్ తమ పరిసరాల్లో ఆహార ప్రాసెసింగ్ వ్యాపార అవకాశాలను గుర్తించేందుకు ఈ హెల్ప్‌లైన్ మార్గనిర్దేశం చేస్తుందని, ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం (PMFME) కింద జిల్లా రిసోర్స్ పర్సన్ (డి.ఆర్.పి) లను మైక్రో-ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను అనుసంధానం చేస్తుందన్నారు. తద్వారా వారు తమ స్వంత ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు.
పారిశ్రామిక రంగంలో సులభతరం చేయబడిన వ్యాపార కార్యకలాపాలను మరింత మెరుగుపరచేందుకు, ఈ హెల్ప్‌లైన్ ప్రభుత్వ అనుమతులు, ఆమోదాలు, ఇతర పరిపాలనా సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు క్రియాశీలంగా పని చేస్తుందన్నారు. అలాగే, PMFME లోన్స్ కు సంబంధించి బ్యాంకుల సమస్యలను పరిష్కరించేందుకు మధ్యవర్తిగా వ్యవహరించి, తక్షణ రుణ ఆమోదాలు అందించేందుకు సహాయపడుతుందన్నారు.
ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తుందనే విషయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు.
మరిన్ని వివరాల కోసం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు 04045901100 నంబర్‌కు సంప్రదించి తక్షణ సహాయం, మార్గదర్శనం పొందవచ్చని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిడిపి, వైసిపి పార్టీల నాయకులు

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ





కర్నూల్ ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన తెలుగుదేశం, వైసీపీ పార్టీలకు చెందిన సుమారు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ , మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మురళీకృష్ణ, సుధాకర్ బాబు , కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలకల్ గ్రామానికి చెందిన పల్ దొడ్డి నాగప్ప, వాసు, మద్ది, భాస్కర్, రాముడు, గూడూరు లోకేష్, కోటి, నాగేంద్ర, పండు, కృష్ణ, ఎర్రమల్ల, సుంకన్న, తిరుమలేష్, చిన్న వెంకటేష్ మొదలగువారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాట్లాడుతూ కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయాలని ఉద్దేశంతో పార్టీ కోసం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన శాశ్వత పనులకు ఆకర్షితులమై మురళీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యన్ సి బజారన్న, ఐయన్ టియుసి అధ్యక్షులు బి బతుకన్న, సయ్యద్ నవీద్, ఈ లాజరస్, రమేష్ మొదలగు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ర్యాంకులు కాదు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య ముఖ్యం..: బ్యాంకు మేనేజర్

## విద్యార్థులు ఇష్టపడే విద్యనే తల్లిదండ్రులుచదివించాలి.

## కరస్పాండెంట్ ఎంఎఫ్ ఇమ్మానియేల్. - ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు.





వెలుగోడు జనవరి 3 రిపబ్లిక్ న్యూస్ తల్లిదండ్రులు తమ పిల్లలు ఇష్టపడే విద్యనే చదివించాలని, అప్పుడే వారు ఆ కోర్సులో రాణిస్తారని, అది చదవాలి ఇది చదవాలి ర్యాంకులు రావాలని వారిపైఎటువంటి ఒత్తిడి చేయరాదని, విద్యకు ర్యాంకులు ప్రామాణికం కాదని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమాన్యుల్, కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్యదేవరనాయక్ లు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే విద్యతోపాటు, తల్లిదండ్రులు కూడా ఇండ్ల వద్ద తమ చిన్నారులు చదువుకొనేలా చూడాలన్నారు.శుక్రవారం నాడు లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ పాఠశాలలో కరస్పాండెంట్ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో తమ పిల్లలకు విద్య అందించుటలో పాఠశాల యాజమాన్యానికి ప్రశంసలు పలు, సూచనలు, సలహాలను ఇచ్చారు. పేరెంట్స్ కోరుకునే విధంగానే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి, విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులచే విద్యను అందిస్తామన్నారు . ఇప్పటికే దేశవ్యాప్తంగా తమ పాఠశాలలో విద్య అభ్యసించిన విద్యార్థులు మెడిసిన్, ఇంజనీరింగ్ లలో ఉన్నత స్థానాలతో పాటు అన్ని రంగాలలో రాణించి విధులు నిర్వహించడం పాఠశాలకు గర్వకారణంఅన్నారు.అనంతరం విద్యార్థులచే నిర్వహించబడిన మార్పు నాటిక సన్నివేశాలు చూపరులకు కంటతడి పెట్టించాయి. అదేవిధంగా నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ర్యాంకులు సాధించిన అన్ని సెక్షన్ల విద్యార్థులకు అతిథులు అమీర్ హంజా సుల్తాన్ మొహిద్దీన్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ ఏవో అప్పియ ప్రశాంత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సమావేశంలో పేరెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి



నంద్యాల జనవరి 3( రిపబ్లిక్ న్యూస్) :
స్థానిక పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి ,కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి 3 వ తేదీన జన్మించింది ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించి నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

## - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూల్ ప్రతినిధి జనవరి 0 3 ప్రజా రిపబ్లిక్
సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింప చేసే కలలను, కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీవి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం, నృత్యజ్యోతి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని కర్నూల్ నగర శివారులో ఉన్న ఇండస్ స్కూల్ నందు మాంటిసోరి విద్యాసంస్థల సహకారంతో, ఏర్పాటుచేసిన సౌత్ ఏసియా పీస్ కాన్ఫరెన్స్ ఇంటర్నేషనల్ యూత్ కల్చరల్ ఫెస్టివల్ కు సంబంధించిన కరపత్రాన్ని ఈరోజు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సౌత్ ఏసియా పీస్ కాన్ఫరెన్స్,మరియు యూత్ కల్చరల్ ఫెస్టివల్ ను 10, 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమానికి మన దేశానికి చెందిన 20 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, కళాకారులతో పాటు ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, నేపాల్, శ్రీలంక దేశాలకు చెందిన కళాకారులు హాజరుకానున్నారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఇన్ని రాష్ట్రాల కళాకారులు, ఇన్ని దేశాల ప్రముఖులు కర్నూలుకు రావడం ఇదే మొదటిసారి అని, ఇటువంటి కార్యక్రమాన్ని కర్నూలు నగర ప్రజలందరూ ఆస్వాదిస్తూ, అభినందించాలని టీజీ వెంకటేష్ కోరారు. మూడు రోజులపాటు కార్యక్రమాల విజయవంతం చేయడానికి తమ వంతుగా సహాయ సహకారాలు ఇస్తున్నామని, అలాగే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమ వివాహకుడు కేవీ భార్గవ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యూత్ కల్చరల్ ఫెస్టివల్ నిర్వహించడానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. తొలిసారిగా కర్నూలు లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి ఆశీర్వదించాలని ఆయన తెలిపారు.

# కొత్త రీచ్ లు ఎప్పటికప్పుడు గుర్తించి ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

## గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా



కర్నూలు, ప్రతినిధి జనవరి, 03 : ప్రజా రిపబ్లిక్
రాష్ట్రంలో కొత్త రీచ్ లను ఎప్పటికపుడు గుర్తించి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి ఉండేలా చర్యలు తీసుకోవాలి గనుల శాఖ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఇసుక సరఫరా అంశంపై గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక నిల్వలు పెంచేందుకు కొత్త ఇసుక రీచ్ లను ఎప్పటికపుడు గుర్తించి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి ఉంచాలన్నారు. అవసరమైన పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.

# కండ్లను అశ్రద్ధ చేయకూడదు

## : డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్:**
కర్నూలు లోని గాయత్రీ ఎస్టేట్ లోఉన్న సాయి గురుదత్త పాలీక్లినిక్ నందు విలేకరులకు, సమాచార శాఖ కార్యాలయం సిబ్బందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శంకర్ శర్మ పాల్గొని విలేకరులకు, సమాచార శాఖ సిబ్బందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు. కంటిచూపు మనవాళికి ఎంతో అవసరమని కంటి సమస్యలు ఏవైన వచ్చిన మొదటి దశలోనే కంటి వైద్యులను సంప్రదించాలని కోరారు. కంటి జబ్బులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కంటి విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్. శంకర్ శర్మ సూచించారు. కండ్లను నిర్లక్ష్యం చేస్తే కంటిని తొలగించాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చన్నారు.త్రాగునీరు, ఆహారం పై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టి కాచి చాలార్చిన నీరు. మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.విటమిన్లు ఎక్కువగా ఉండే తాజా కురగాయలు,పండ్లు తీసుకోవాలని డాక్టర్. శంకర్ శర్మ పేర్కొన్నారు.సామాజిక సేవలో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించానని... భవిష్యత్తు లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేస్తానని డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు.

# భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయి పూలే

## -డాక్టర్ డి.నాగన్న(సామాజిక ఉద్యమ నేత)

పాములపాడు జనవరి 3 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడులోని, పూలే-అంబేద్కర్ గ్రంథాలయంలో సామాజిక ఉద్యమ నేత డాక్టర్ డి.నాగన్న ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నేత డాక్టర్ డి. నాగన్న, బిసిల జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల్ల. అబ్రహం, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, తదితర నాయకులు మాట్లాడుతూ సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి మన సావిత్రిబాయి పూలే అన్నారు.

మంచి వక్త కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవతావాదని అన్నారు. స్త్రీ,పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలని, అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పది. ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి. ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలని, 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారు. వితంతువులకు వివాహాలు నిర్వహించారు.

1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్‌గాంవ్‌లో సావిత్రిబాయి జన్మించిందని, తొమ్మిదేండ్ల వయస్సున్న జ్యోతిరావుపూలేను వివాహమాడిందన్నారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికో పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారన్నారు. ఈ పాఠశాల నడపటం, అప్పటి పెత్తందారీ వర్గాలకు నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారన్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారన్నారు.

బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేదని, ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నానని చెప్పేదన్నారు. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగులకొట్టింది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమా నికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయన్నారు. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారని, 1851లో మరల పాఠశాలను ప్రారంభించారన్నారు. బాలికల చదువు కోసం, విద్యాభి వృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసిందన్నారు. పిల్లల్ని కనాలనే కోరికని త్యజించి ప్రపంచమే ఇల్లుగా చేసుకొని అనాధల్ని, అక్రమ సంతానంగా పుట్టి రోడ్లపాల్సైన బిడ్డల్నే తన బిడ్డలుగా చేసుకుంది సావిత్రీబాయి. 19వ శతాబ్దంలో కుల వ్యతిరేక ఉద్యమాల్లో స్త్రీ హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించినపాత్ర మరువలేమని, నాటి సామాజికోద్యమాలలో నాయకత్వ స్థానాల్లో నిలిచిన ఏకైక మహిళ సావిత్రిబాయి అని అన్నారు. అప్పటి ఆధిపత్య వర్గాల చేతుల్లోని ఉద్యమాలకు ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో పీడిత ప్రజల పక్షపాతిగా అగ్రభాగాన నిలిచి మహిళలను చైతన్యులను చేశారు. 1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారన్నారు.

వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాధ బాలలు, శూద్రబాలికలు అందరూ తమ బిడ్డలేనని భావించారని, 1874లో ఒక బ్రాహ్మణ వితంతువు బిడ్డను పూలే దంపతులు దత్తపుత్రుడిగా స్వీకరించారన్నారు. ఒక బ్రాహ్మణ వితంతువు గర్భవతి కాగా ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆమెను పూలే దంపతులు రక్షించి ఆమెకు కలగబోయే బిడ్డను తాము పెంచుతామని భరోసా ఇచ్చి, పుట్టిన ఆ బిడ్డకు యశ్వంత్ అనే పేరుపెట్టి పెద్దవాడిని చేసి డాక్టర్‌ను చేశారన్నారు.1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి బిడ్డతో పెండ్లి చేశారు సావిత్రిబాయి. పురోహితుడు లేకుండా ఒక వివాహం జరపడం చరిత్రలోనే మొదటిసారన్నారు.

భారతదేశ చరిత్రలోనే ఎన్నదగిన సామాజిక విప్లవకారుడిగా కీర్తించబడ్డ జ్యోతిబా పూలేకి అన్ని రకాలుగా తన అండదండల్నిచ్చిందని, భర్తతోపాటు తాను కూడా అన్ని కష్టాల్ని అవమానాల్ని సహించిందని, సావిత్రీబాయి ప్రపంచ చరిత్రలోనే భర్తతోపాటు ఉద్యమ జీవితంలో కలిసి నడిచిన ఆదర్శ సహచరిగా ఆమె నిలిచిపోయిందన్నారు. సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకిత మైందన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదని, వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేసింది. అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పా టు చేయించిందన్నారు. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించిందన్నారు. 1890లో భర్త జ్యోతిరావు పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేసిందన్నారు. ఆమె తెగువకు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందిందన్నారు.

1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారని,ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారన్నారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు కూడా నిర్వహించిందన్నారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించిందన్నారు. 1897వ సంవత్స రం, మార్చి 10న ఒక పిల్లవాడికి సేవ చేస్తుండగా ఆమెకు ఆ వ్యాధే సోకి మరణించిందన్నారు.



సావిత్రిబాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ, నిబద్ధత కలిగిన మహిళ. 1854లో కావ్యపూలే అనే ఒక కవితా సంపుటి రచించారన్నారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా ప్రకృతి వర్ణన జానపద కళలు, ప్రతిబింబించే కావ్య రచనలు చేశారన్నారు. 1891లో ప్వాన్‌కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. పండుగలు, పబ్బాలు వంటి ఆర్భాటాలకోసం శక్తికి మించిన ఖర్చులుచేసి అప్పులపాలయ్యే వాళ్ళను విమర్శిస్తూ "కర్జ్" అనే వ్యాసం రాశారన్నారు. మూఢ విశ్వాసాలు ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పురాదని గుర్తించి హేతుబద్ధత కవితల్లో ప్రతిబింబించేవారన్నారు.. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బానకచర్ల గ్రామ ఉపసర్పంచ్ నరసింహులు గౌడ్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ డి.మహబూబ్ సాహెబ్, బీఎస్పీ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షుడు పల్లె. చంద్రశేఖర్, ముస్లిం మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా, అంబేద్కర్ యూత్ నాయకుడు కలబండి.నాగరాజు, కలబండి. మోసే, ఏసన్న, కాంగ్రెస్ పార్టీ జూటూరు నాయకుడు ఎం. తిరుపతయ్య, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి, ప్రజా సంఘాల నాయకులు ఇస్కాల ఎం.జాన్ బాబు, డి.పెద్ద నాగరాజు,డి.శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## బేడ బుడగ జంగం కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలి



కర్నూల్ ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్: బేడ బుడగ జంగం కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు యలమర్తి మధు డిమాండ్ చేశారు. నేను శుక్రవారం కలెక్టర్కు హ వినతిపత్రం అందజేసి కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్మానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కమిషన్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎస్సై వర్గీకరణ అంశంలో వెనుకబడినటువంటి షెడ్యూల్ కులాల 57 ఉపకులాలు ఉన్నాయని వారిని గుర్తించి వారిని కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు 57 ఉపకులాల వర్గీకరణ గుర్తించుకొని 15% బేడ బుడగ జంగం ఉన్నారని వారిని కూడా చేర్చాలని పేర్కొన్నారు %ఎ% బేడ బుడగ జంగం ఎస్సీ కుల సర్టిఫికెట్లు లేక వారి పిల్లలు భవిష్యత్తు చదువుకొని కూడా వాళ్లకు కుల సర్టిఫికెట్ లేదందున వాళ్లు భిక్షాటన కూలి పనులకు పోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బేడ బుడగ జంగం కులస్తులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని వారిని గుర్తించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## పదిమంది పై కేసు నమోదు

మహానంది జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్)బీ మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన ఘర్షణ కేసులో 10 మందిపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఘర్షణకు సంబంధించి కొందరికి గాయాలు కావడంతో నంద్యాలలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

## పల్లకిలో విహరించిన మహానందీశ్వర దంపతులు

మహానంది, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్):



మహానందిలో శుక్రవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ, శాంతారాంభట్, హనుమంతశర్మ, అర్చకులు ముందుగా మహానందీశ్వర ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల భక్తులు ఉత్సవంలో పాల్గొన్నారు.

## ఇస్తేమా కు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలి

### ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

### డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో సమీక్షించిన ఎస్పీ





నంద్యాల క్రైం, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్): ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆర్భాటంగా జరిగే ఇస్తేమా కార్యక్రమానికి కట్టదిట్టమైన భద్రత కల్పించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. శుక్రవారం పట్టణ చివర్లో ఏర్పాటు చేసిన ఇస్తేమా ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు, ఇస్తేమా ఏర్పాట్లపై నిర్వాహకులను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకుని భద్రత ఏర్పాటు పై డిఎస్పి రామాంజి నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఇస్తేమా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యధిక భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి లక్షలాదిగా ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి పోలీస్ అధికారులు సమన్యాయంతో ట్రాఫిక్ భద్రత సమస్యలు తలెత్తకుండా కట్టదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇస్తేమా నిర్వాకులతో ఇతర శాఖ అధికారులతో సమన్వయ మై ఇజ్ తెమా ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలో డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించి రికార్డులను పరిశీలించారు, కేసులు నేరాలు శాంతి భద్రతలపై ఆరా తీసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## మహానంది మోడల్ స్కూలుకు కలెక్టర్ అభినందన




మహానంది జనవరి 3 (రిపబ్లిక్ న్యూస్):-
జీవ వైవిధ్యం పేరిట పోటీపడిన ప్రాజెక్టుకు ఇటీవల జాతీయ అవార్డ్ సాధించిన మహానంది మండలం తిమ్మాపురం మోడల్ స్కూల్ బృందాన్ని కలెక్టర్ రాజకుమారి గణియా,జిల్లా విద్యశాఖాధికారి జనార్ధన్ రెడ్డి అభినందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైడ్ టీచర్ శైలజ,ఉపాధ్యాయురాలు మోనిక మరియు విద్యార్థి బృందానికి వారు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని,తద్వారా తిమ్మాపురం మోడల్ స్కూల్ ను అత్యున్నత శిఖరాలను చేర్చాలని ఆకాంక్షించారు.

## .ఎం.పి నాగరాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మి



కర్నూల్ ప్రతినిధి జనవరి 3 ప్రజా రిపబ్లిక్
కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ను మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలో ని ఎం.పి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సంధర్భంగా ఎం.పి నాగరాజు మార్కెట్ యార్డు కి సంబంధించిన పలు అంశాలు జయలక్ష్మి తో చర్చించారు...

## మరోసారి ఆలయ భూములపై సర్వే



మహానంది, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్)
మహానంది దేవస్థానానికి చెందిన భూములతో పాటు సమీపంలో ఉన్న రైతుల పంట పొలాలకు సంబంధించిన పొలం రాస్తా విషయంలో మరోసారి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డితో పాటు తహశీల్దార్ రమాదేవి, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 226/%దీ% పొలంలో రస్తా కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవడంతో సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తి సురేష్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.



# 12 ఏళ్లకు థియేటర్లలోకి విశాల్ సినిమా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# కోటి రూపాయలు ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను : పవన్‌కళ్యాణ్




విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

# ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# విలనిజం చూపించేందుకు సిద్ధమైన ఉదయభాను

బుల్లితెర యాంకర్లు ఎంతో మంది వెండితెరపై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ జాబితాలో సుమ, ఝాన్సీ, రష్మీ, శిల్పా చక్రవర్తి, అనసూయ ఇలా ఎంతో మంది ఉన్నారు. వీరిలో ఉదయభాను కూడా ఒకరు. తొలి నుంచీ కూడా ఉదయభాను టాలీవుడ్ పై ఫోకస్ చేస్తూనే ఉంది. సరైన పాత్రలు మాత్రం ఆమెకు రాలేదు. దీంతో, ఆమె ఐటెం సాంగ్స్ కూడా చేసింది. తాజాగా మరో యాంగిల్ ను చూపించేందుకు ఉదయభాను రెడీ అవుతోంది. విలన్ గా సత్తా చాటేందుకు భాను సిద్ధమయింది. సత్యరాజ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న 'బార్బరిక్' సినిమాలో ఉదయభాను విలనిజం చూపించబోతోందట. ఈ చిత్రానికి శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుందట.

# మగాళ్లు శృంగారం చేయకండి : చిన్మయి శ్రీపాద



చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com